క్లుప్తంగా

అంబేడ్కర్ ఆశయాలు కొనసాగిద్దాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లిరూరల్: అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దామని ఎమ్మెల్యే విజయరమణారావు పిలుపునిచ్చారు. పెద్దపల్లిలో ఆదివారం ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం నిర్వహించిన శిక్షణ తరగతులకు ఆయన హాజరయ్యారు. అణగారిన వర్గాలకు చెందిన వారి అభ్యున్నతి కోసం ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అంబేడ్కర్ యువజన సంఘ నాయకులు బాపయ్యతో పాటు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వరద ఉధృతి పరిశీలన



చెరువును పరిశీలిస్తున్న ఎస్సై శ్రావణ్‌కుమార్

సుల్తానాబాద్: పట్టణంలోని ఊర చెరువు వద్ద వరద ఉధృతిని ఎస్సై శ్రావణ్‌కుమార్ ఆదివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వర్షాలకు నీటి ప్రవాహం పెరుగుతున్నందున చెరువుల వద్దకు మానేరు ప్రాంతాల వద్దకు ఎవరూ వెళ్లొద్దని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఎల్లమ్మ బోనాలు



బోనాలతో మహిళలు

సుల్తానాబాద్: పట్టణంలోని గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు శ్రీరేణుకా ఎల్లమ్మ బోనాలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ర్యాలీగా ఆలయానికి వెళ్లి బోనాలు సమర్పించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మొక్కులు చెల్లించారు. గీత కార్మిక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ముత్తారం: హైదరాబాద్ కేబీఆర్ కన్వెన్షన్‌లో ఈనెల 26 నుంచి 28 వరకు జరిగే రాష్ట్ర ఫొటో, వీడియోగ్రాఫర్ల పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫొటోగ్రాఫర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డి భాస్కర్ పిలుపునిచ్చారు. ముత్తారం ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్స్ ఆధ్వర్యంలో ఆదివారం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆయన విడుదల చేశారు. సంఘం మండల అధ్యక్షుడు అనుము వీరస్వామి, గౌరవ అధ్యక్షుడు రామగిరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వైద్య రాజేందర్, కోశాధికారి గూట్ల తిరుపతి, శనిగరపు మల్లేశ్, బండారి ప్రసాద్, సముద్రాల శంకర్, చొప్పరి రమేశ్, దేశని రాజు, కొత్త నరేశ్ పాల్గొన్నారు.

నియామకం

గోదావరిఖనిటౌన్: ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా కోకన్వీనర్‌గా స్థానిక గాంధీనగర్‌కు చెందిన కలువల సంజీవ్ నియమితులయ్యారు. జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం శిక్షణా తరగతుల కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినయ్‌కుమార్ సంజీవ్‌కు నియామక పత్రం అందజేశారు.

యాదవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

రామగిరి: అఖిల భారత యాదవ సంఘం మండల, యూత్ నూతన కమిటీలను ఆదివారం సెంటనరీకాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో ఎన్నుకున్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేన రాజేందర్, జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం, ప్రధాన కార్యదర్శి ఉడుత పర్వతాలు, జిల్లా యాదవ సంఘం సీనియర్ నాయకులు తోట్ల తిరుపతి సమక్షంతో నూతన కమిటీలను ఎన్నుకున్నారు. మంథని డివిజన్ ఉపాధ్యక్షుడిగా శ్రీరాముల కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బసుక అంజయ్య, మండల అధ్యక్షుడిగా గిరవేన రాములు, ఉపాధ్యక్షుడిగా లింగయ్య, రాజకొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా మొసలి రమేశ్, కోశాధికారిగా మర్రి ఓదెలు, కార్యదర్శిగా ఒర్రె మల్లయ్య, గెల్లు కొమురయ్యను ఎన్నుకున్నారు. మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బండి కుమార్‌స్వామి, అధ్యక్షుడిగా కాల్వ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఉడుత ముకుందం, రాంచందర్, ప్రధాన కార్యదర్శిగా గాజు రఘుపతి, కార్యదర్శులుగా ఉడుత శ్రీధర్, రాజ్‌కుమార్‌ను ఎన్నుకున్నారు.

ఇళ్ల మధ్యే మురుగు

- డ్రైనేజీలు లేక నిలుస్తున్న వైనం
- వ్యాధుల బారిన కాలనీవాసులు
- పట్టించుకోని అధికారులు





శాంతినగర్‌లో ఇళ్ల మధ్యలో నిలిచిన మురుగు నీరు, వరద నీరు

ఫెర్టిలైజర్‌సిటీ: అసలే వర్షాకాలం.. అందులో డెంగీ, మలేరియా వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉంది. డ్రైనేజీ నీరు, వర్షపు నీటితో ఆ కాలనీలో నీరు నిలిచి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. దీంతో రోగాల బారిన పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. ప్రభుత్వాలు మారినా కాలనీలో డ్రైనేజీ నిర్మాణ పనులు చేయకపోవడంతో ఎక్కడ చూసినా కాలనీలో ఇళ్ల మధ్య మురుగు నీరు నిలుస్తోంది. ఇదీ రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ శాంతినగర్ దుస్థితి.

నెలల తరబడిగా సమస్య..

వర్షాకాలం వచ్చిందంటే కాలనీలో ఇళ్లు నీట మునగాల్సిందే. సంజయ్‌గాంధీ నగర్‌లో ఆర్ఎఫ్‌సీఎల్ వాటర్ స్టోరేజ్ పాండ్ ఉంటుంది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో కాలనీలో ఎక్కడ చూసినా వర్షపు నీటితో చెరువులు తలపిస్తున్నాయి. శాంతినగర్‌లో ఇల్ల నిర్మాణాలు చేపడుతున్న కాలనీలో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టకపోవడంతో ఎక్కడి నీరు అక్కడే నిలిచి పోవడంతో దోమలకు ఆవాసాలుగా మారుతోంది. కాలనీలోని ప్రతీ ఇంట్లో ఒకరు, ఇద్దరు జ్వరం బాధితులు ఉండడం గమనార్హం. కాలనీవాసులు కార్పొరేషన్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పట్టించుకోవడం లేదు



నెలల తరబడి నీరు ఇంటి చుట్టూ నిలిచి ఉండడంతో దోమలు వృద్ధి చెంది ఇళ్లలోకి చేరుతున్నాయి. దీంతో డెంగీ, మలేరియా జ్వరాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలి.
– భాగ్యలక్ష్మి, శాంతినగర్

ఇళ్లలోకి వర్షం నీరు



కాలనీలో నీరు వెళ్లేందుకు డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలి. వర్షాకాలంలో నీరు ఇళ్లలోకి చేరడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. కార్పొరేషన్ అధికారులు స్పందించి కాలనీలో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలి.
– బెల్లంకొండ సురేశ్, శాంతినగర్

అధికారులు స్పందించాలి



వర్షపు నీరు, మురుగునీరు ఒకేచోట నిలవడంతో దోమలు వ్యాపించి రోగాల బారిన పడుతున్నారు. కార్పొరేషన్ అధికారులు స్పందించి కాలనీలో నిలిచిన నీరు ప్రవహించేందుకు కాల్వ తవ్వాలి.
– నల్లాల ప్రణీత్, శాంతినగర్

ప్రజల్లో ఉండి పోరాటం చేస్తాం



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని: షరతుల్లేని రుణమాఫీ అమలు చేసి రైతులందరికీ వర్తింపజేయాలని, హామీలు అమలు చేసేదాకా ప్రజల్లో ఉండి పోరాటం చేస్తామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రధాన చౌరస్తాలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం, మంత్రుల మాటలకు పొంతన లేకుండా పోతోందని ఆరోపించారు. వర్షాకాలం సీజనల్‌లో రైతులకు ఇవ్వాల్సిన రైతుభరోసా ఎగ్గొట్టేందుకే రుణమాఫీని తెరపైకి తీసుకవచ్చారన్నారు. పాస్‌బుక్ ఉన్న ప్రతీ ఒక్క రైతుకు రుణాలను మాఫీ చేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు మేలు చేసే పరిస్థితి కనిపించడం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే రైతుభరోసా ఇవ్వాలని, కౌలు, కూలీ రైతులకు ఏమిస్తారో విధివిధానాలను ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు నడిపెల్లి మురళీధర్‌రావు, జావిద్‌పాషా, మారుతి, గాదెం విజయ, మొగిలి, అచ్చె వేణు, ముద్దసాని సంధ్యారెడ్డి, పిల్లి రమేశ్, తోకల రమేశ్, చల్లా రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



నివాళి అర్పిస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జెడ్పీ మాజీ చైర్మన్ పుట్ట మధుకర్

రామగిరి: ఇటీవల ఓసీపీ–2 గని ప్రమాదంలో మృతి చెందిన సింగరేణి కార్మికుడు ఉప్పు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను ఆదివారం సెంటనరీకాలనీలోని వారి నివాసంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జెడ్పీ మాజీ చైర్మన్ పుట్ట మధు పరామర్శించారు. వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈశ్వర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పక్షాన అండగా ఉంటామని, కుటుంబానికి తగిన న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీ మండల అధ్యక్షుడు శంకేశి రవీందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, పట్టణ అధ్యక్షుడు కాపురబోయిన భాస్కర్, మాజీ ఎంపీటీసీ దర్ముల రాజసంపత్, నాయకులు దేవ శ్రీనివాస్, రవిశంకర్, ఉదయ్, సత్యారెడ్డి, కిరణ్, మల్లయ్య, రాజు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న జీఎం దంపతులు

రామగిరి: గురుపౌర్ణమి సందర్భంగా ఆదివారం మండలవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. సెంటనరీకాలనీ సాయిబాబా ఆలయంలో ఆర్జీ–3 జీఎం దంపతులు ఎస్.అలివేణి సుధాకర్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానం కార్యక్రమాన్ని ఆలయ మాజీ కార్యదర్శి భాగ్యలక్ష్మి అనిల్‌కుమార్ దంపతుల చేతుల మీదుగా నిర్వహించారు. బుధవారంపేటలో దత్తాత్రేయ స్వామి ఆలయంలో ఆలయ ఫౌండర్ కన్నూరి శ్రీశైలం, మాజీ సర్పంచ్ దేవునూరి రజిత–శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఆలయ వర్కింగ్ ప్రెసిడెంట్ గంట వెంకటరమణారెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌లు కాటం సత్యం, కొరుకొప్పుల తులసీరాంగౌడ్, ప్రధాన కార్యదర్శి ముప్పిడి రవీందర్, సత్యనారాయణగౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సింగరేణిని దోచుకోవాలని చూస్తున్న కాంగ్రెస్

గోదావరిఖని: సింగరేణిని ఆర్థికంగా దోచుకోవడానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి కందుకూరి రాజరత్నం విమర్శించారు. ఆదివారం ఆకయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిని ఆర్థికంగా దోచుకొన్న దానికి ప్రతిఫలంగా కార్మికులు ఎన్నికల్లో బుద్ధి చెప్పారని, ప్రస్తుత కాంగ్రెస్ అదే దారిలో వెళ్తోందని ఆరోపించారు. రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయ హస్తం పేరుతో సింగరేణి సొమ్మును దోచిపెట్టడానికి శనివారం కొత్త పథకాన్ని తీసుకొచ్చారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సంస్థకు రావాల్సిన రూ.29వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలని, కార్మికుల వాస్తవ లాభాలను ప్రకటించి అందులో 35శాతం కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు.

గాండ్లతిలక సంఘం జిల్లా అధ్యక్షుడిగా వెంకట్రాజం



వెంకట్రాజంను సత్కరిస్తున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: పట్టణంలో ఆదివారం జరిగిన గాండ్లతిలక సంఘం ఎన్నికల్లో సంఘం సభ్యులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. గాండ్ల తిలక సంఘం జిల్లా అధ్యక్షుడిగా సంగెం వెంకట్రాజం, ప్రధాన కార్యదర్శిగా చంద సతీశ్ విజయం సాధించారు. ఉపాధ్యక్షుడిగా ఎర్రంశెట్టి సత్యనారాయణ, కోశాధికారిగా జక్కం మధుబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాజమల్లు, సహాయ కార్యదర్శిగా మహేందర్, కార్యవర్గ సభ్యులుగా మల్లేశం ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఎన్నికల అధికారులుగా జక్కం సత్యనారాయణ, రమేశ్, మారుతి, సత్తయ్య, రాజేంద్ర, రమేశ్ వ్యవహరించారు.

ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ భవానీ గార్డెన్ ఆవరణంలో ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడిగా బెల్లంకొండ విజేందర్‌రెడ్డి, అధ్యక్షుడిగా చంద్రమౌళి, కార్యదర్శి తిరుపతి, మీడియా ఇన్‌చార్జిగా నవీన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అసోసియేషన్ సభ్యులు పాషా, రమేశ్, అశోక్, రాజు, గోపాల్‌రావు, నూతి రాజు, లక్ష్మణ్, సతీశ్, సాగర్, నరేశ్, వంశీ, అనిల్, ఓదెలు పాల్గొన్నారు.

శాకంబరీ ఉత్సవం

మంథని: మంథనిలోని మహాలక్ష్మి ఆలయంలో శాకంబరీ ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆషాఢ మాసంలో వచ్చే వ్యాసపూర్ణమి సందర్భంగా అమ్మవారిని కూరగాయలతో అలకరించి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు సామూహిక లలిత సహస్రనామ పారాయణం పఠించారు. ఆలయ పూజారి మారుపాక ప్రశాంత్ ఉన్నారు.

మహిళల రిజర్వేషన్లు అమలు కావడం లేదు

రామగుండం: కేంద్రంలో బీజేపీ మరోసారి అధికారంలోకి వచ్చినప్పటికీ మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ అమలు కావడం లేదని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కోడిపుంజుల జ్యోతి అన్నారు. ఈ మేరకు ఆదివారం అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేట పార్టీ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. అనంతరం పీవోడబ్ల్యూ మండల కమిటీని ప్రకటించారు. అధ్యక్షురాలు కొల్లూరి అమృత (బ్రాహ్మణపల్లి), ఉపాధ్యక్షురాలు బి.కమలమ్మ (అంతర్గాం టీటీఎస్), ప్రధాన కార్యదర్శి కోడిపుంజుల స్వప్న (పెద్దంపేట)ను ఎన్నుకొన్నారు. వారితో ప్రమాణం చేయించారు. నాయకులు రమాదేవి, ఆలకుంట పద్మ, మల్లమ్మ, కవిత, భారతి, స్వప్న ఉన్నారు.

విద్యార్థులకు సన్మానం

కమాన్‌పూర్: మండలంలోని రొంపికుంట గ్రామానికి చెందిన బూర్ల శృతి, అనవేన అక్షయ బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు విద్యార్థులను శనివారం సన్మానించారు. ఉప్పరి శ్రీనివాస్, కుందారపు బాపు, తదితరులు పాల్గొన్నారు.

గురుపౌర్ణమి వేడుకలు

రామగుండం: స్థానిక రైల్వేస్టేషన్ ఏరియా కొండపై నెలకొన్న శ్రీషిర్డీసాయిబాబా ఆలయంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కన్నూరి సతీశ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కలవేణి మల్లేశం పాల్గొన్నారు. ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లోని శ్రీసాయి సేవా సమితి సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

గురువులకు సన్మానం

మంథని: గురుపౌర్ణమి సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మిక సేవాకేంద్రం సత్యసాయి సేవాసంస్థ అధ్యక్షుడు గంగా రాధాకిషన్‌ను మాజీ ఎంపీపీ కొండ శంకర్ ఘనంగా సన్మానించారు. ఆధ్యాత్మిక సేవలో ఆయన చేస్తున్న కృషిని ప్రశంసించారు. భగవద్గీత ఫౌండేషన్ చైర్మన్ మేడగోని రాజమౌళి, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాస్ ఉన్నారు.

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్ శ్రీషిరిడీ సాయిబాబా ఆలయంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ మినేశ్ నారాయణ టాండన్, ట్రస్ట్ సభ్యులు పూజలు చేశారు.

భక్తిశ్రద్ధలతో గురుపూజోత్సవం

జూలపల్లి: మండల కేంద్రంలోని రాజయోగీశ్వర సంక్షేమాశ్రమంలో గురు పౌర్ణమిని పురస్కరించుకొని ఆదివారం గురు పూజోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆశ్రమ గురుపీఠ అధ్యక్షుడు శ్రీసత్యానంద సత్యనారాయణ భక్తులతో కలిసి శ్రీదయానంద రాజయోగీంద్రుల పాదుకా పూజ మహోత్సవం నిర్వహించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పాలకుర్తి: బసంత్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002–03లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దాదాపు 22ఏళ్ల తర్వాత ఒక్కచోట చేరిన మిత్రులంతా ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమకు విద్యాబోధన చేసిన గురువులను సన్మానించారు. పూర్వ విద్యార్థులు మూసరి స్వామి, కాదాసు సంపత్, సురేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భూనిర్వాసితులకు పరిహారం చెల్లించండి



సింగరేణి అధికారులతో మంత్రి శ్రీధర్‌బాబు

రామగిరి: ఆర్జీ–3 పరిధిలోని ఓసీపీ–2 విస్తరణకు సింగరేణి సంస్థ సేకరించిన భూమిలో ఇళ్లు కోల్పోతున్న 283 మందికి ఆర్‌అండ్‌ఆర్ చెల్లింపు కోసం లబ్ధిదారులతో చర్చలు జరపాలని మంత్రి శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. శనివారం రాత్రి సచివాలంలో సింగరేణి అధికారులు, జిల్లా కలెక్టర్‌తో సమావేశం నిర్వహించారు. మంథని నియోజకవర్గంలోని రామగిరి మండలం లద్నాపూర్‌లో సింగరేణి సంస్థ ఓసీపీ–2 విస్తరణకు 2012లో 103 ఎకరాల భూమి సేకరించింది. అందులో 466 ఇళ్లకు పరిహారం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ద్వారా 721 మందికి ప్రతీ ఒక్కరికి రూ.7.50లక్షల చొప్పున చెల్లించింది. నిర్వాసితుల పునరావాసానికి రూ.145 కోట్లు చెల్లించింది. కొందరు అదే భూమిలో 1400 ఇళ్లు నిర్మించుకున్న వారు పరిహారం కోరారు. గతంలో ఎమ్మెల్యేగా శ్రీధర్‌బాబు చొరవతో సింగరేణి సంస్థ రూ.30కోట్ల పరిహారం అందించింది. నిర్వాసితులుగా చెప్తున్న 283 మందికి ఆర్‌అండ్‌ఆర్ చెల్లింపులో చట్టపరమైన అడ్డంకులు ఉన్నాయని అధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కాగా నిర్వాసితులతో మాట్లాడి మానవతా పరిహారం అందించి సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో జరిగిన సమావేశంలో సింగరేణి సీఅండ్ఎండీ నేనావత్ బలరామ్, కలెక్టర్ కోయ శ్రీహర్ష, మంథని ఆర్డీవో హనుమానాయక్, ఆపరేషన్, ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ డైరెక్టర్లు ఎన్.వి.కె.శ్రీనివాస్, జీ.వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్జీ–3 జీఎం ఎన్.సుధాకర్‌రావు, ఎస్టేట్ జీఎం వెంకటయ్య, ఎస్టేట్ అధికారి ఐలయ్య పాల్గొన్నారు.



శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

గంగమ్మకు బోనాలు

మంథని: గంగపుత్రుల ఆరాధ్య దైవం గంగమ్మ తల్లికి మంథని బెస్త సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి ఆదివారం బోనాలు సమర్పించారు. పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై గంగమ్మ ఉత్సవ విగ్రహాన్ని బోయిన్‌పేట నాగులమ్మ దేవాలయం నుంచి పట్టణ పురవీధుల గుండా ర్యాలీ గోదావరికి కొనసాగింది. వలలు, చేపల బుట్టీలను చేతబూని, గంగపుత్ర మహిళలు బోనాలతో ప్రదర్శన నిర్వహించారు. ఆ తర్వాత గోదావరి తీరంలో పట్నం వేసి ప్రత్యేక పూజలు చేశారు. గంగపుత్ర సంఘం నాయకులు అంకరి కుమార్, గందం వెంకటస్వామి, అంబటి సతీశ్, అంకరి ప్రకాశ్, శివ, బోయిని నారాయణ, అంబటి కుమార్, సురేశ్, నర్సింగ్, శంకర్ ఉన్నారు.

ప్రజలకు అందని పూర్తిస్థాయి సేవలు



అంతర్గాం మండల పరిషత్ కార్యాలయం

రామగుండం: గ్రామ పంచాయతీల్లో సర్పంచుల పదవీ కాలం ముగియడంతో వివిధ శాఖలకు చెందిన అధికారులను గ్రామాలకు ప్రత్యేకాధికారులుగా నియమించారు. ఒక్కో అధికారికి రెండు గ్రామాల బాధ్యతలు అప్పగించడంతో పాటు తమ డ్యూటీకి హాజరై క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలు రూపొందించాల్సి ఉండగా, దీనికి అదనంగా గ్రామాలకు ప్రత్యేకాధికారులుగా నియమించడంతో సకాలంలో గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రత్యేకాధికారుల నియామకంతో పని ఒత్తిడి పెరిగిందని అధికారులు వాపోతున్నారు. వర్షాకాలం సీజన్‌లో గ్రామాల్లో క్లోరినేషన్, ఇతరత్రా ఆరోగ్య సంరక్షణ చర్యలు చేపట్టాల్సి ఉన్నా రెండు గ్రామాలతో పాటు తమ డ్యూటీ నిర్వర్తించడం కష్టసాధ్యంగా మారిందని పేర్కొంటున్నారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని, లేదంటే సత్వరమే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని ప్రత్యేకాధికారులు కోరుతున్నారు. అన్ని గ్రామాలకు ప్రత్యేకాధికారులను నియమించినప్పటికీ అధికారి బదిలీ కావడంతో ఎల్లంపల్లి గ్రామానికి ఖాళీ ఏర్పడింది.

సంక్షిప్త వార్తలు

వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కాల్వశ్రీరాంపూర్: వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ జాహెద్ పాషా కోరారు. మడు రోజులుగా వర్షాలు కురుస్తున్నందున రైతులు వాగులు, ఒర్రెలు, నదులు దాటొద్దని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, ఇనుప తీగలపై బట్టలు ఆరవేయొద్దని సూచించారు.

సింగరేణి ప్రథమ టీచర్ మృతికి సంతాపం

గోదావరిఖనిటౌన్: పట్టణంలోని సింగరేణి పాఠశాల మొదటి ఉపాధ్యాయురాలిగా పేరొందిన కల్యాణం రమ్యలీలా పాల్ విజయవాడలో మృతి చెందింది. తమకు విద్యాబుద్ధులు నేర్పిన సైన్స్ టీచర్ పాల్ మేడం మృతి చెందడంపై ఆదివారం పూర్వ విద్యార్థులు సంతాపం తెలిపారు. పూర్వ విద్యార్థులు జయప్రకాశ్, మహిమ, డాక్టర్ నవీన్, ఎంజీ కర్ణాకర్, సంగీతసాగర్, దేవకర్ణ, కృష్ణమురళి, లక్ష్మణ్‌రావు, గుప్త, రాములు, రామకృష్ణ, పాండు, విజయకుమార్ ఉన్నారు.

అభివృద్ధి మరిచి.. మొసలి కన్నీరు

కోల్‌సిటీ: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లోని 25వ డివిజన్ అభివృద్ధికి పాటు పడకుండా నాలుగున్నరేళ్లు నిర్లక్ష్యంగా వ్యవహరించి, రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని స్థానిక ప్రజాప్రతినిధులు మొసలి కన్నీరు పెడుతున్నారని మాజీ కార్పొరేటర్ దాసరి ఉమాదేవి ఆరోపించారు. ఆదివారం వారు డివిజన్‌లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

గురువులకు సన్మానం

గోదావరిఖనిటౌన్: గురుపౌర్ణమి సందర్భంగా తమకు పాఠాలు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. స్థానిక విఠల్‌నగర్‌లోని శ్రీదేవి విద్యానికేతన్ పాఠశాల వ్యవస్థాపకులు తమ గురువులైన శ్రీభాష్యం పాపయ్యశాస్త్రి, లక్ష్మీ దంపతులను గురువులకు పూర్వ విద్యార్థులు వారి నివాసంలో ఘనంగా సన్మానించి రూ.5500 అందించారు. పూర్వ విద్యార్థులు జెల్ల కుమార్, సీపీఐ కనకరాజు, అబ్దుల్‌గఫూర్, ఆకుల వీరేశం, గుండబోయిన అజయ్, కుక్కల రాజయ్య, తాటికొండ శ్రీనివాస్, గాజుల అంజయ్య, వాసంపల్లి ఆనంద్, బంగారు రమేశ్, మేకల దేవేంద్ర పాల్గొన్నారు.

గురువులు దైవ స్వరూపులు

సుల్తానాబాద్: గురువులు దైవ స్వరూపులని సాయిబాబా ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి జూలూరి అశోక్ కుమార్ అన్నారు. ఆదివారం గురుపూజోత్సవం సందర్భంగా సుల్తానాబాద్ స్వప్న కాలనీలోని సాయిబాబా ఆలయంలో గురువులను సన్మానించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎల్లంకి వైకుంఠం, అల్లెంకి సత్యనారాయణ, చకిలం సత్యనారాయణ, సిరిపురం రమేశ్, ఐతు రమేశ్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీసీ సంఘాలన్నీ సంఘటితంగా ముందుకు వెళ్లాలి

సుల్తానాబాద్: బీసీ సంఘాలన్నీ సమస్యలు పరిష్కరించేందుకు సంఘటితంగా ముందుకు వెళ్తే విజయం సొంతమవుతుందని బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆరె మహేందర్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడారు. బీసీ ఐక్యవేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ దశరథం ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ ఐక్యవేదిక నాయకులు విజయ్‌కుమార్, పాండు, నవీన్, అభిషేక్ పాల్గొన్నారు.

రైతులు, మత్స్యకారులు జాగ్రత్తగా ఉండాలి

ఓదెల: మండలంలోని మానేరు ప్రాంతవాసులు అప్రమత్తంగా ఉండాలని పొత్కపల్లి ఎస్సై జి.అశోక్ రెడ్డి అన్నారు. పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లోని చెరువులు కుంటలను ఆదివారం ఎస్సై పరిశీలించారు. ఎస్సై మాట్లాడుతూ చేపల వేటకు వెళ్లే వారు, పంటపొలాలకు వెళ్లే రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

మామిడి ఆగయ్య వర్ధంతి

గోదావరిఖనిటౌన్: రజక సంఘం అధ్యక్షుడు, ఏఐటీయూసీ నాయకుడు మామిడి ఆగయ్య వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక గాంధీనగర్‌లోని ఎండీహెచ్‌డబ్ల్యూఎస్ బాలల సంరక్షణ కేంద్రంలో పిల్లలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

గుండెపోటుతో బీఆర్ఎస్ నాయకుడు మృతి

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం వెంకట్రావుపల్లి కేకేనగర్ చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ ఉపాధ్యక్షుడు ఆర్‌బీ శ్రీనివాస్(45) ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జెడ్పీ మాజీ చైర్మన్ పుట్ట మధుకర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.